క్లుప్తంగా

బురదరోడ్డు చదును



సాక్షి ఎఫెక్ట్..

మరిపెడ రూరల్: మరిపెడ మండలం చింతలగడ్డతండా గ్రామ పంచాయతీ పరిధిలోని బురదమయంగా మారిన అంతర్గత రహదారులపై బుధవారం మట్టి పోసి శుభ్రం చేశారు. 'సమస్యల వలయంలో పల్లెలు' సాక్షిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు చింతలగడ్డ జీపీ పరిధిలోని బురద, గుంతలు ఉన్న ప్రధాన అంతర్గత రహదారులపై స్థానిక గ్రామ కార్యదర్శి అనురాధ మొరం పోయించి చదును చేయించారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు, జయ్యారం గ్రామానికి చెందిన మరో ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై రూప్సీ బుధవారం తెలిపారు. పట్టుబడిన మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్గంపల్లి గ్రామంలో సుమారు 20 ట్రిప్పుల ఇసుక డంప్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కురవి: మండలంలోని కందికొండ గ్రామంలో రూ.10లక్షల నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను మాజీ సర్పంచ్ హేమలత, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సైదులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ముత్తిలింగం, వీరన్న, వెంకన్న, ఉస్మాన్, యాకయ్య, మల్లయ్య, బిల్యా పాల్గొన్నారు.

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నెహ్రూసెంటర్: యాదవుల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ.3వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవులను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారే తప్పా వారి అభివృద్ధికి ప్రభుత్వాలు చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

26నుంచి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

మహబూబాబాద్: ఈనెల 26వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో వ్యాసరచన, నినాదం, పోస్టర్ అనే మూడు విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. పాఠశాల, ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులు అర్హులన్నారు. వివరాలకు సెల్ నంబర్ 984965 9993 సంప్రదించాలన్నారు

పుస్తకాల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: డీఎస్పీ ఎం.తిరుపతిరావును గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు, కేవీపీఎస్ డైరీ అందజేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్య డీఎస్పీని సత్కరించారు.

ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాల్లో 2021 నుంచి 2023 వరకు జరిగిన సుమారు రూ.13కోట్ల ఉపాధి హామీ పనులపై బుధవారం స్థానిక రైతువేదికలో సామాజిక తనిఖీ నిర్వహించినట్లు ఏపీడీ శాంతకుమారి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషాద్రి, ఏపీఓ మాధవి, కార్యదర్శులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు

డోర్నకల్: స్థానిక బ్యాంక్ స్ట్రీట్‌లోని వేంకటేశ్వరాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేంకటేశ్వరస్వామిని గరుడ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు.

బొడ్రాయి వార్షికోత్సవ ఏర్పాట్ల పరిశీలన

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణంలో ఈనెల 24, 25 తేదీల్లో జరగనున్న బొడ్రాయి మొదటి వార్షికోత్సవం ఏర్పాట్లను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు బుధవారం పరిశీలించి బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

దంతాలపల్లి: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని ఉద్యాన శాస్త్రవేత్త రాంబాబు అన్నారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఆయిల్‌పాం సాగు చేస్తున్న రైతులకు బుధవారం అవగాహన కల్పించాడు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కేసముద్రం: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు చెందిన 24మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి రూ.13కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. 2023 డిసెంబర్ 7 తర్వాత వివాహమైన మహిళలకు రూ.లక్షతోపాటు, తులం బంగారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, ఇనుగుర్తి తహసీల్దార్ శైలజ, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, కూరెల్లి సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, బండారు వెంకన్న, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి,



కేసముద్రం: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

ఎంపీటీసీలు సట్ల వెంకన్న, బాలునాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళీ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చారు

నెల్లికుదురు: బీఆర్ఎస్ పాలనలో పుట్టబోయో బిడ్డకు లక్షన్నర అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చి అవినీతి పాలనకు తెగబడ్డారని ఎమ్మెల్యే మురళీనాయక్ కేసీఆర్‌పై మడ్డిపడ్డారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాలల్లో రూ.2.65కోట్లతో సీసీ రోడ్ల పనులకు వావిలాల, రావిరాలలో స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం తహసీల్ కార్యాలయం ఎదుట కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, ఎంపీటీసీ సభ్యురాలు నల్లాని శోభ, కోఆప్షన్ మెంబర్ రహెమాన్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీ గొడవ..

మండలంలోని రావిరాల గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మురళీనాయక్ ముందే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు గొడవ చేశారు. పార్టీ గెలుపు కోసం పాటుపడుతున్న తన ఫొటో ఫ్లెక్సీలో పెట్టలేదని గ్రామ పార్టీ అధ్యక్షుడు బండపెల్లి కృష్ణ గొడవకు దిగాడు.

పెద్ద సముద్రానికి జలకళ



మత్తడి పోస్తున్న పెద్ద సముద్రం చెరువు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బావోజీగూడెం రెవెన్యూ పరిధిలోని పెద్ద సముద్రం చెరువుకు జలకళ వచ్చింది. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సారెస్పీ సాగు జలాలతో చెరువు నిండుకుండను తలపిస్తోంది. సాగు జలాలతో నిండుకున్న చెరువు మత్తడి పోస్తోంది. వేసవి ప్రారంభంలో చెరువు నిండుకుని మత్తడి పోస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువు నిండుకున్న తరుణంలో సమీపంలోని వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాలు పెరిగాయని రైతులు తెలిపారు.

అమ్మవార్లకు మొక్కుల చెల్లింపు



గూడూరు: అమ్మవార్లను దర్శించుకుంటున్న తస్లీమా



గూడూరు: పగిడిద్దరాజును చింతలగట్టుకు తీసుకొస్తున్న పూజారులు

గూడూరు: మండలంలోని దామరవంచ, జగన్నాయకులగూడెం గ్రామాల నడుమ జాతీయ రహదారి పక్కన చింతలగట్టు వట్టివాగు, ఏపూరు సమీప పాకాలవాగు ఒడ్డున గబ్బిలాలమడుగు వద్ద శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలను రెండు చోట్ల ఆదివాసీ గిరిజన పూజారులు సంప్రదాయ బద్ధంగా బుధవారం ప్రారంభించారు. భక్తులు మొదటి మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క–సారలమ్మలను మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ దర్శించుకున్నారు. మండలంలోని ఏపూరు సమీప పాకాలవాగు ఒడ్డున గల సమ్మక్క సారలమ్మ జాతర జాతర కమిటీ నిర్వాహకులు అగ్రెం వీరస్వామి, కొట్టెం కృష్ణ, దారం శ్రీలత ప్రారంభించారు.

నామాలపాడులో..

బయ్యారం: మండలంలో నందిమేడారంగా కొనసాగుతున్న నామాలపాడులో బుధవారం సమ్మక్క–సారక్క జాతర ప్రారంభమైంది. మొదటిరోజు సారలమ్మను మండలంలోని కోయగూడెం నుండి ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం మేళతాళాల నడుమ ఆలయం వద్ద ఉన్న గద్దెపైకి చేర్చారు. జాతర సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులతోపాటు వివిధ ప్రాంతాల్లోని భక్తులు ఆలయం వద్దకు చేరుకొని దేవతలను దర్శనం చేసుకున్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: డోర్నకల్, గొల్లచర్ల మార్గంలో కస్నాతండా క్రాస్‌రోడ్డు వద్ద సమ్మక్క, సారలమ్మ ఆలయంలో భక్తులతో సందడి నెలకొంది.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



కేసముద్రంస్టేషన్ జెడ్పీహైస్కూల్‌లో బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కేసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో, నర్సింహులగుడెంజీపీ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, పాటలు, పద్యాలు, సామెతలపై పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేశారు. హెచ్‌ఎంలు రాజు, కొడిపాక రమేష్, ఉపాధ్యాయులు ఆగుర్తి సురేష్, లక్ష్మీకుమారి, సత్యనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

మాతృభాషా పరిరక్షణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్: మాతృభాషా పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని శుభోదయం సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. స్థానిక బ్యాంక్ కాలనీలోని శుభోదయం కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాపయ్య, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, నాగేశ్వర్‌రావు, రాజశేఖర్, కిషన్, లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు.

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దారావత్ వెంకన్న, ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, అంజత్‌పాషా, విజయ్, అస్మత్‌పాషా, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఆదివాసీల అభ్యున్నతికి పాటుపడాలి

గార్ల: ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న ట్రైకార్ రుణాల మంజూరులో ఐటీడీఏ, బ్యాంకు అధికారులు చొరవ తీసుకొని వెంటనే మంజూరు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకిడి సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి కోసం ఎంఎస్ఎంఈ పథకం ద్వారా ఆదివాసీ మహిళలకు జేఎల్‌జీ ఏర్పాటు చేసి ఇస్తున్న సబ్సిడీ రుణాలు బ్యాంకు అధికారులు సకాలంలో మంజూరు చేయకపోవడం వలన



మాట్లాడుతున్న సురేష్

ఆదివాసీ మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సమావేశంలో పూనెం సురేష్, శ్రీనివాస్, తాటి సుధాకర్, ప్రకాష్, సీహెచ్ సాయిబాబా, రాంబాబు పాల్గొన్నారు.

మేడారం జాతరలో ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం



అవగాహన కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యం

నెహ్రూసెంటర్: సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా జాతరలో ఎలాంటి ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు వినియోగించకుండా పర్యావరణహితంగా జాతరను జరుపుకోవాలని గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కమ్మగాని కృష్ణమూర్తి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మేడారం వెళ్లే భక్తులకు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తులను ఉపయోగించవద్దని భక్తులకు బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్, ఎస్టీఐ వెంకన్న, దళిత హిందూ పరిషత్ నాయకులు చిట్టిబాబు, లింగంపల్లి సుగుణ, దరంసోత్ నారాయణ సింగ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో గల మోడల్ స్కూల్‌లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌కి చెందిన 180 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బుధవారం అందజేశారు. ముందుగా మోడల్‌స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ తిరుపతిరావు, నోడల్ హెచ్‌ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి, దామరకొండ ప్రవీణ్‌కుమార్, సామల



పంపిణీ చేసిన పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

నర్సయ్య, చిలువేరు సాయిగౌడ్, ఎర్రంశెట్టి అశోక్, ఓరుగంటి వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు చేయండి సారూ..



చిట్యాల గ్రామంలో సీసీ రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా గుంత

పెద్దవంగర: మండలంలోని చిట్యాల గ్రామం మీదుగా పలు గ్రామాల ప్రజలు అధికారిక, సొంత పనుల నిమిత్తం మండల కేంద్రంతోపాటు తొర్రూరు డివిజన్ కేంద్రానికి నిత్యం ప్రయాణిస్తుంటారు. కాగా చిట్యాల గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద సీసీ రోడ్డు ప్రమాదకరంగా మారింది. మిషన్ భగీరథ పైపులైను ధ్వంసమై గుంతలో నుంచి నీరు నిత్యం పారుతుండడంతో గుంత కాస్త పెద్దగా మారింది. దీంతో అటు వైపుగా వెళ్తున్న వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రేణుకా చౌదరికి అభినందనలు

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరిని హైదరాబాదులోని వారి నివాసంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



అభినందనలు తెలుపుతున్న శ్రీకాంత్ రెడ్డి

విద్యుదాఘాతంతో మహిళ మృతి

సంక్షిప్త సమాచారం

డోర్నకల్: మండలంలోని పెరుమాళ్ల సంకీస గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో మహిళ మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నాయిని మంగమ్మ(52) ఇంట్లో దుస్తులు ఇనుపతీగతో ఏర్పాటు చేసిన దండెంపై ఆరేస్తుండగా.. దండేనికి విద్యుత్ సరఫరా అవడంతో మంగమ్మ విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మంగమ్మను కాపాడే ప్రయత్నంలో భర్త వెంకన్న స్వల్పంగా గాయపడ్డాడు. వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నాగేశ్వర్‌రావు తెలిపారు.

కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు



కేసముద్రం: కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ఉప్పలయ్య అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, వీధిలో ఉన్న కుక్క ఒక్కసారిగా అతడి కాలుపై కరవడంతో తీవ్ర గాయమైంది. అదే విధంగా రిషీ, దేవాన్ష్ అనే చిన్నారులు తమ ఇంటి వద్ద ఆడుకుంటుండగా కుక్కలు కరిచాయి. దీంతో చిన్నారులకు తీవ్రగాయాలయ్యాయి.

స్వాతంత్య్ర సమరయోధుడి మృతి



యాదగిరి (ఫైల్)

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ స్వాతంత్య్ర సమరయోధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, స్వాతంత్య్ర సమరయోధులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాపర్తి యాదగిరి (95)గుండెపోటుతో మంగళవారం రాత్రి మృతిచెందాడు. రాపర్తి యాదగిరికి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఆలయంలో చోరీకి యత్నం

దంతాలపల్లి: మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో సత్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దొంగలు చోరీకి యత్నం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దొంగలు ఆలయంలోకి చొరబడి హుండీ పగులగొట్టే ప్రయత్నం చేస్తుండగా.. ఆలయం పక్కనే ఉన్న స్థానికులు ఏదో శబ్దం వస్తుందని కేకలు వేశారు. గమనించిన దొంగలు ప్రహరీ దూకి పారిపోయారు. విషయం పోలీసులకు తెలపడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆలయాన్ని పరిశీలించారు. దొంగల గురించి ఆరా తీస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపాడు.

రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో

గార్ల: ఢిల్లీలో రైతులపై టియర్‌గ్యాస్ ప్రయోగించడాన్ని నిరసిస్తూ బుధవారం గార్లలో రైతుసంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.రాజారావు, సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాసరావు, పెద్దవెంకటేశ్వర్లు, రామకృష్ణ, వీరభద్రం పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

నెహ్రూసెంటర్: మేడారం జాతర సందర్భంగా మహబూబాబాద్ ఆర్టీసీ డిపో, ఎన్టీఆర్ స్టేడియం పరిసరాలు మున్సిపల్ కార్మికులు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ స్టేడియంను బుధవారం డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్‌తో కలిసి పరిశీలించారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి

తొర్రూరు: విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని మైనార్టీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ పసునూరి వనజ అన్నారు. డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తాం ..

గార్ల: బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకే ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తామని బ్యాంకు మేనేజర్ సీహెచ్ సాయికిరణ్ తెలిపాడు. బుధవారం మండలంలోని సీతంపేట గ్రామంలో బ్యాంకు సేవలపై కళాజాతా బృందం ద్వారా ప్రజలకు వివరించాడు.